# 2. ధనంజయుని కలమళ్ల శాసనము.

## (సుమారు క్రీ. 575) - కమలాపురం తాలూక.

ఎపి. ఇం. XXVII - పు. 221.

1. ............
2. క ల్ము [తు]రా
3. జు ధనంజ
4. యుదు రేనా
5. ణ్డు ఏళన్
6. చిఱుంబూరి
7. రేవణకాలు [వం]
8. పు చెనూరుకాఱు
9. అటి కళా ఊరి [-]
10. ణ్డ వారు ఊరి ... ...
11. ... ... ... ... ...
12. ... ... ... ... ...
13. ... ... ... ... ...
14. ... ... ... ... ...
15. ... ... ... వఞ్చు [మ]
16. హాపాతకస
17. కు.

ఈ శాసనములో ⊖, ఱ, ఴ, డ (ణ్డు, ణ్డలలో) అక్షరము లున్నవి. 'వారు' అను బహువచనము కానవచ్చుచున్నది.

# 4. పుణ్యకుమారుని తిప్పలూరి శాసనము.

## (క్రీస్తు. 630. నాటిది కావచ్చును.)

—ఎపి. ఇండికా. XXVII–పుట 231.

ఇదియు కమలాపురంతాలూకాలోనిదే. దీని లిపి సొగసైన పల్లవ-గ్రంథాక్షరములను పోలి యుండును. ణకారము కళింగరాజుల శాసనములందువలె నుండును.

ఎరికల్ ముతురాజు పుణ్యకుమారుడు చివఱలి పట్టుగాను రేనాణ్డేలుచుండగా చామణకాలు అను ఉద్యోగికి తెవురు (నివాసియగు) తక్కన్ ప్రోలు పారదాయ (భారద్వాజః) కర్త్తిశర్మకు తివఱలూరను ఏబది (మర్త్తరుల) పన్నస కార్త్తిఱక మాసము బహుళపక్షము ద్వితీయ, పుణరు పువ్యమి (పునర్వసు) నక్షత్రము సోమవారము బృహస్పతిహోర అగు సమయమున ధర్మము చేసెను. పుణ్యకుమారునికి మరున్త పిడుకు; మదముదితున్తు, ఉత్తమోత్తమున్తు, గణ్యమానున్తు అను బిరుదాలు లేక ప్రశంసాపదములు గలవు.

**మూలము**

1. స్వస్తిశ్రీ ఎరికల్ల ముతు
2. రాజు పుణ్యకుమారున్తు గణ్య
3. మానున్తు మరున్త పిడుకు మద
4. ముదితున్తుత్తమోత్తమున్తయిన వా
5. న్తు చివఱలియ పటుకాను రేనాణ్డే
6. ఌచు తక్కఁ పుల్లోల పారదాయ
7. కితెవురు కర్త్తిశమ్మఱకు తివఱలూ
8. ర పనాళ శొణ్డ కార్త్తిఱయ చీకు
9. బిదియ సోమవారంబు పుణరు

స్త్రీవధ, గోవధ అనుటకు పుత్రవధ్య, స్త్రీవధ్య, గోవధ్య అని యున్నది. పుత్రవధయు, స్త్రీవధయు, గోవధయు అని సముచ్చయార్థక 'ఉ' ను చేర్చదలచనేమో.

'లోకం జన్వాన్ఱు'=లోకము చనువాడు

ఊరు 'పదమును గురించి కీ. శే మల్లంపల్లి సోమశేఖరశర్మగారు కొంత చర్చించిరి (రాజరాజ నరేంద్రసంచిక). అందు వారు 'ఊరు' యొక్క ప్రథమైక వచనము 'వాన్ఱు'లో వలె 'ఊన్ఱు' కాదగుననియు, అది క్రమముగ ఊణ్డు, ఊడు అయినందువలన ఊడ్లు, ప్రథమా బహువచనరూప మేర్పడి యుండుననిరి. కాని ప్రాచీనశాసనములగు కొసినేపల్లి శాసనమందొక దానిలో 'ఊరు పెన్ కాలు' అనియు, చిలమకూరు శాసనమందు 'చిఱుంబురు పళన్' అనే ప్రయోగము ఉన్నది కనుక 'ఊరు' అని యేకవచనరూపము, అట్లాగే వారు చెప్పిన రీతిగ నల్లచెఱువుపల్లె శాసనములో 'కఱ్గూన్ఱు పళ' అనే ప్రయోగములో 'ఊన్ఱు' అను రూపము కనుపించుచున్నది. కనుక ప్రథమైక వచనరూపములోనే సందేహము కలుగుచున్నది 'ఱ' అను అక్షరముతో కూడిన పదమని చెప్ప వీలగుచున్నది. అది 'ఊన్ఱు' అనుటకంటె 'ఊర్దు' అనుట యుక్తమని తోచును. అది క్రమముగ 'ఊరు'గ మారియుండును. సాధురేఫమే ప్రాచీనకాలము నుండియందు తఱచు కానవచ్చును. కాని వేల్పుచెర్ల శాసనములో 'కొదవునూఱ' అని శకటరేఫ కలదు. కనుక అప్పటికే దీనిలోని 'ఱ' వర్ణము ర, ఱ, లుగ మార్పు నొందుచుండెనని తెలియుచున్నది. బహువచనములో మాత్రము 'ఊర్ద్లు' అను రూపము క్రమముగ ఊడ్లు, ఊళ్లు అని మార్పునొంది వికల్ప రూపము లేర్పడియుండును. ఏకవచనములో వారు చెప్పిన ఊణు, ఊడు అను రూపములు చిన్త్యము. 'వంగనూర్లి' అని వంగనూరికి సంబంధించిన లేక వంగనూరులో అను ప్రయోగము అరకటవేముల శాసనమందు కలదు. 8, 9 శతాబ్దములలో తెలుగుభాషనుండి తొలగిపోయిన 'ఱ' అను మనకు తెలియని అక్షరము యొక్క వికారము లీ రూపములన్నియు. 'ఱ' అను వక్షరము కంటె ఈ 'ఱ' యొక్క వాడుక ప్రాచీనశాసనములందధికము. ప్రథమైక ప్రత్యయమునందేకాక, బహువచన ప్రత్యయమందు, ప్రాతిపదికలయందు ఇది ఉన్నట్లు తెలియుచున్నది. ఈ క్రిందివి కొన్ని యుదాహరణలు మాత్రమే.

పుణ్యకుమారున్ఱు — ప్ర. ఏ. ప్ర

